అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 16 | శనివారం 17 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# ఏపీ క్లీన్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే
# అత్యుత్తమం

- గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం
- విద్యుత్ కొనుగోలు ధరను రూ.1.19 మేర తగ్గించేలా కృషి
- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు




అంకుశం ప్రత్యేక ప్రతినిధి   కాకినాడ

గ్రీన్ హైడ్రోజన్‌గ్రీన్ అమోనియా ఉత్పత్తికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీలకమైన రాష్ట్రంగా అవతరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమో నియా ప్రాజెక్టును కాకినాడలో ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ ప్రాజెక్టుతో కాకినాడవైపు ప్రపంచం మొత్తం చూస్తుందని వ్యాఖ్యానించారు. 202930 నాటికి ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారాలని ఆకాంక్షించారు. శనివారం కాకినాడలో గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏమ్ గ్రీన్ - మిగతా3లో
















## పెద్దల సభలో ఆ బిల్లు 33 ఏళ్లుగా పెండింగ్..

- ఓ బిల్లు 1992 నుంచి అంటే దాదాపు 33 ఏళ్లుగా పెండింగులో ఉంది.
- ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది
- ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరిచారు

# రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

- 4 రోజుల పర్యటనలో భాగంగా 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు



అంకుశం ప్రత్యేక ప్రతినిధి   అమరావతి

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు  ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో - మిగతా3లో

# పారిశ్రామికవేత్తలకు అండగా కూటమి ప్రభుత్వం

- గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారుల్ని బెదిరించింది
- ప్రభుత్వాలు మారినా పాలనా విధానాలు స్థిరంగా ఉండాలి
- కాకినాడలో ఏఎం గ్రీన్ వారి గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అంకుశం ప్రత్యేక ప్రతినిధి   కాకినాడ

గత ప్రభుత్వం పెట్టుబడిదారులను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేస్తే కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని వాకలపూడిలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తో కలసి ఏఎం గ్రీన్ సంస్థ వారి గ్రీన్ అమ్మోనియాగ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ నమూనాని పరిశీలించి. యంత్ర పరికరాల పైలాన్ ను ఆవిష్కరించారు. తర్వాత ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పార్టీలు మారినా పరిపాలనా పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి. గత పాలకులు రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను బెదిరించి, కోర్టుకు ఈడ్చి నానా ఇబ్బందులు - మిగతా3లో



- మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన
- ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారు
- ఇది తుగ్లక్ పాలనకు సమానం

# వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

అంకుశం ప్రత్యేక ప్రతినిధి   అమరావతి

రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు పార్థసారథి  కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు - మిగతా3లో


# రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్‌ఆర్‌టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్  ఏపీ అడ్వాంటేజ్  పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హొరైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్బ్లుఫర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్సాఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

# ఏపీలో నీళ్ల రాజకీయం...

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు నీళ్ల రాజకీయాన్ని నమ్ముకున్నాయి. అయితే రెండు రాష్ట్రాల్లో చంద్రబాబును సాకుగా చూపి ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నాయి. చంద్రబాబుతో రాజీ పడి తెలంగాణ ప్రయోజనాలను గాలికి వదిలేసారని రేవంత్ పై మండిపడుతున్నారు గులాబీ పార్టీ నేతలు. తెలంగాణ సీఎం రేవంత్ తో రహస్య ఒప్పందం చేసుకొని ఏపీ ప్రయోజనాలను చంద్రబాబు దెబ్బతీస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడించి ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అప్పటి నుంచి రచ్చ ప్రారంభం అయ్యింది. అయితే అది ముందుగానే నిలిచిపోయిందని.. రేవంత్ చెప్పిన దాంట్లో ఎంత మాత్రం నిజం లేదని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. తద్వారా జగన్మోహన్ రెడ్డి హయాంలో తామే ఆ పనులు ఆపించామని వారు చెప్పుకొస్తున్నారు. అయితే ఏపీలో వైసీపీ నేతలు మాత్రం తెలంగాణతో రాజీపడి రాయలసీమకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధపడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని జగన్ ఆలోచన చేశారు. తన పార్టీకి ఆయువుపట్టుగా భావించే రాయలసీమకు ప్రయోజనం కల్పించాలన్నది జగన్ టార్గెట్. కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే సరిహద్దు జలాలకు సంబంధించిన నీటి వినియోగం కాబట్టి కచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. అలా అనుమతులు తీసుకున్న తర్వాత ఈ భారీ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి. కానీ జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయలేదు. తద్వారా ప్రాజెక్టు పై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతోంది. అయితే అప్పటికే తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. కొన్ని రకాల అభ్యంతరాలు తెలంగాణ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది 2020లో. కేవలం ఈ ప్రాంత సెంటిమెంట్తో కూడుకున్న పని కావడంతో జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు కట్టడం సులువు కాదు. ఆ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ఆ ప్రయత్నం చేశారు అంటే దాని వెనుక ఉన్న పరమార్థం ఇట్టే



తెలిసిపోతోంది.మొన్నటికి మొన్న బనకచర్ల ప్రాజెక్ట కోసం ఆలోచన చేశారు చంద్రబాబు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని భావించారు. కేవలం సముద్రంలో కలిసిపోతున్న నదీ జలాలను తరలించడం ద్వారా రాయలసీమలో సాగునీటి కొరత లేకుండా చేయవచ్చని భావించారు. అయితే దీనికి తెలంగాణ సమాజం నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అదే సమయంలో ఏపీలోని మిగతా రాజకీయ పక్షాల సహకారం కూటమి ప్రభుత్వానికి కరువైంది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నోరు తెరవలేదు. కానీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణలోని కాంగ్రెస్తో పాటు గులాబీ పార్టీ నేతలు సైతం విమర్శలు చేశారు. కానీ ఏపీకి మద్దతుగా ఈ ప్రాజెక్టు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం కోరలేదు. అప్పట్లో కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కనీస ప్రస్తావన లేదు. ఎప్పుడైతే తెలంగాణ సీఎం రేవంత్ చంద్రబాబు తో మాట్లాడి ఎత్తిపోతల పథకాన్ని ఆపించానని చెప్పడంతో.. దీనిని ఒక రాజకీయ అంశంగా మార్చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.మాజీమంత్రి కీలక ప్రకటన.. రాయలసీమ జల ప్రయోజనాల కోసం ఇప్పుడు వైసీపీ ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించింది. అవసరం అనుకుంటే పాదయాత్ర చేస్తామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రకటన చేశారు అంటే.. ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. తాము ప్రారంభించిన ప్రాజెక్టు నిలిచిపోవడం నిజం. వాటి అనుమతుల విషయంలో నిబంధనలు పాటించకపోవడం వాస్తవం. కానీ ఈ ప్రాజెక్టు చంద్రబాబు వల్లే నిలిచిపోయిందని చెబుతూ ఇప్పుడు వైసిపి నీళ్ల రాజకీయాలకు శ్రీకారం చుడుతుండడం మాత్రం గమనార్హం. అయితే మరోసారి ప్రజలకు ఈ విషయంలో వాస్తవాలు తెలిస్తే మాత్రం ఆ పార్టీకి ఇబ్బందికరమే.

# సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ అటెండెన్స్

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ , వార్డు సచివాలయ వ్యవస్థను మరింత జవాబుదారీగా మార్చేందుకు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇకపై సచివాలయ సిబ్బంది అందరికీ  ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సమయపాలనపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సర్కార్, టెక్నాలజీ సాయంతో పనితీరును మెరుగుపరచాలని భావిస్తోంది. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఇప్పటికే ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, సచివాలయ ఉద్యోగులు ఉదయం నిర్ణీత సమయానికే విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆలస్యంగా వస్తే, ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరుతుంది. నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సార్లు ఆలస్యంగా వస్తే, ఆ రోజు వేతనంలో కోత విధించేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంలో ఉన్న లోపాలను అరికట్టేందుకు,  ఒకరి బదులు మరొకరు హాజరు వేసే అవకాశం లేకుండా ఈ ఫేషియల్ అటెండెన్స్‌ను  ప్రవేశపెడుతున్నారుసచివాలయ  వ్యవస్థ ఉద్దేశమే ప్రజల చెంతకు పాలనను చేర్చడం. అయితే, క్షేత్రస్థాయిలో కొందరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఫేషియల్




అటెండెన్స్ వల్ల ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత సమయంలో అందుతాయని, వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.ప్రభుత్వ నిర్ణయంపై సచివాలయ ఉద్యోగ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే సమయంలో ఈ హాజరు విధానం ఇబ్బందికరంగా మారుతుందని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సాంకేతిక సర్దుబాట్లు చేయాలని కోరుతున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, పారదర్శకమైన పాలన కోసం ఇలాంటి కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేరవేసే లక్ష్యంతో 2019లో  గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటైంది. ప్రతి 2,000 మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, అక్కడ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు 10 నుండి 11 మంది  ఉద్యోగులను నియమించారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల నుండి సంక్షేమ పథకాల లబ్ధి వరకు దాదాపు 500కు పైగా సేవలను స్థానికంగానే అందించడం ఈ వ్యవస్థ ప్రత్యేకత. సచివాలయ సిబ్బందికి తోడుగా గ్రామాల్లో ఉండే  వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తారు. పరిపాలనను వికేంద్రీకరించి, అవినీతికి తావులేకుండా పారదర్శకమైన సేవలు అందించడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం మారిన తర్వాత  వాలంటీర్లను కొనసాగించలేదు. ఎక్కువ సేవలు వాట్సాప్ ద్వారానే అందిస్తున్నారు. దీంతో ఉద్యోగులకు పనిలేకుండా పోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## ఏపీ క్లీన్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే అత్యుత్తమం




-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేస్తోన్న గ్రీన్ అమోనియా ప్లాంటుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్లాంట్ నమూనాను పరిశీలించారు. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్లాంట్ పూర్తైతే ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుందని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 30 లక్షల మందికిపైగా ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వస్థలాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. హైదరాబాద్ నుంచి 3 లక్షల వాహనాల్లో పండగ కోసం ఏపీకి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా జగ్గన్నతోట ప్రభల తీర్థం ఉత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఇదే సమయంలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చాం. సరిగ్గా ఏడాదిలో కార్యరూపం దాల్చింది. 2027 జూన్ కల్లా గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. చరిత్ర తిరగ రాయటం తెలుగువాళ్ల వల్లే సాధ్యం అవుతుంది. కాకినాడ నుంచి జర్మనీకి గ్రీన్ అమోనియా సరఫరా అవుతుంది. గతంలో గ్రే అమోనియా తయారీని నాగార్జునా ఫెర్టిలైజర్స్ చేపట్టింది. ఇప్పుడు అదే ప్రాంతంలో గ్రీన్ అమోనియా తయారు చేసి పర్యావరణహిత ఉత్పత్తులు తయారవుతాయి. పర్యావరణ సమతుల్యత సాధించటమే ప్రస్తుతం ఉన్న లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయి' అని సీఎం అన్నారు. 'కాకినాడలోనే 2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న ఎలక్ట్రోలైజర్స్ తయారీకి ఏఎమ్ గ్రీన్ నిర్ణయించటం అభినందనీయం. ఏపీ క్లీన్, గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ2024 దేశంలోనే అత్యుత్తమంగా ఉంది. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన విధానాల ద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. గ్రీన్ అమోనియా ద్వారా ప్రకతి సేద్యానికి కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. తద్వారా పర్యావరణానికి మేలు, ప్రజల ఆరోగ్యానికి రక్షణ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అభివద్ధి జరిగి సంపద రావాలి. తద్వారా సంక్షేమం జరగాలి' అని సీఎం అన్నారు. 'దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి...దీనికి కారణం ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకం. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు భారాన్ని రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే యూనిట్‌కు 29 పైసల మేర కొనుగోలు భారాన్ని తగ్గించాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా తగ్గిస్తాం. విశాఖకు 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, క్వాంటం వంటి రంగాలపై దష్టి సారించి భవిష్యత్‌కు నాంది పలికాం. ఈ ఏడాదిలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీ లాంటి సాంకేతికతపై కూడా పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మారుతుంది. గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది' అని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## పారిశ్రామికవేత్తలకు అండగా కూటమి ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

పెట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి అడుగులో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. వారికి అండగా నిలుస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతత్వంలోని మా ప్రభుత్వం నుంచి పెట్టుబడిదారులకు ఎలాంటి వేధింపులు ఉండవు. బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం అని గ్రీన్ కో వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్ నిరూపించారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఈ రోజున ఏఎం గ్రీన్ కంపెనీ స్థాపించారు. కాకినాడలో 495 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 15, 600 కోట్లు పెట్టుబడితో ప్రారంభం అవుతున్న ఈ సంస్థలో 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు రానున్నాయి. 2027 ఏడాది చివరికి తొలి దశ కమిషనింగ్ లక్ష్యంగా, పునరుత్పాదక ఇంధన ఆధారిత శుద్ధ ఇంధన కేంద్రంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. నిర్మాణ దశలో సుమారు 8,000 మందికి, ఆపరేషన్ దశలో సుమారు 1,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, పరోక్షంగా కొన్ని వేల మందికి దీర్ఘకాల ఉపాధి అవకాశాలు సష్టించే ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వ్యవస్థాపకులు అయిన  చలమలశెట్టి అనిల్ మహేష్  అభినందనలు తెలియజేస్తున్నాను. గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి ఎన్నో దీర్ఘకాలిక లాభాలు కలగనున్నాయి. ఇది రాష్ట్రాన్ని విద్యుత్ రంగ సంక్షోభం నుంచి బయటపడేస్తుంది. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. గత ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు రద్దు చేసి, పునః సమీక్ష పేరిట విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసింది. కియా లాంటి సంస్థ ప్రతినిధులపై కూడా బహిరంగ బెదిరింపులకు దిగారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పెట్టుబడిదారులకు సహకరిస్తూ.. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తుంద”న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు, ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

-మొదటిపేజీ తరువాయి

రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి – బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని మంత్రి వ్యాఖ్యానించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో...**

ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. పీపీపీ  విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు.

# ప్రభుత్వ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం
- టిడిపి జిల్లా తొలి కార్యవర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చ
- అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో తొలిసారి సమావేశం





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 17:** ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లి వివరించాలని ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహిద్దామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యులు తొలిసారి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఇతర కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీ సభ్యులంతా పరిచయం చేసుకున్న తర్వాత పలు కీలక అంశాల గురించి చర్చించారు. ఇందులో ముందుగా ఈనెల 18న జరగనున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాల గురించి చర్చించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని ప్రాంతాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధ్యక్షుడు పూల నాగరాజు ఆదేశించారు. పార్టీలో కిందిస్థాయి కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నది సభ్యుల అభిప్రాయాలను అధ్యక్షుడు తెలుసుకున్నారు. ఆ తర్వాత అనంతపురము పార్లమెంటు కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం గురించి చర్చించారు. నగరంలో ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిద్దామని సభ్యులు అంతా ముకుమ్మడిగా అధ్యక్షుడికి తెలిపారు. ప్రతినెలా 1వ తేదీన నిర్వహించే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ కార్యవర్గ సభ్యులు వారి వారి వార్డు/ గ్రామం పరిధిలో అర్హులైన వారికి పెన్షన్లను స్వయంగా పాల్గొనాలని పూల నాగరాజు గారు తెలిపారు. ఆ వివరాలను మైటిడిపి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అమలు చేయవలసిన అంశాలపై చర్చించారు. వీటితోపాటు పలు కీలక అంశాల గురించి సుదీర్ఘంగా తొలి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ తొలి కార్యవర్గ సమావేశంలో పలు అంశాల గురించి చర్చించామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణకుమార్, వి.జి. లాలెప్ప, వేలూరు రంగయ్య, బండి ఆదినారాయణ, తూమాటి ప్రసాద్, బర్ది వలి, కె.బి. మర్రిస్వామి, కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్, మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, అధికార ప్రతినిధులు కేశవరెడ్డి, హె.డి. కొల్లపురప్ప, ఖాజా హుస్సేన్, కాయల అనిల్ కుమార్ యాదవ్, ఆనంద్, భూలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శులు కంతాదేవి, చింబిలి ప్రసాద్ నాయుడు, బోయ కవిత, ఆనంద్ గోపాల్, జి.రవి, విజయలక్ష్మి, కార్యదర్శులు షమీర్ సాబ్, వేణుగోపాల్, దేవికాదేవి, చాకలి ప్రకాశ్ లు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత యువకుడు హత్యకు నిరసనగా ఆందోళన

- గోకవరం బస్‌స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన
- కూటమి ప్రభుత్వ ఆటవిక పాలనపై వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపాటు
- సాల్మన్ కుటుంబానికి 5 లక్షల సహాయం ప్రకటించిన జగనన్న
- హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 17:** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు మందా సాల్మన్ హత్యను తీవ్రంగా ఖండిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాజమండ్రి గోకవరం బస్‌స్టాండ్ సెంటర్ దగ్గర డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అధ్యక్షతన వహించగా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు, రాజమండ్రి సిటీ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు తిరగాటి దుర్గ, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు సాంబత్తుల చంటి, రాజమండ్రి రూరల్ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు చీకురుమిల్లి చిన్నా, కొవ్వూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు మెరుపో వీర్రాజు, గోపాలపురం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు కాకులపాటి శ్రీను ఆధ్వర్యంలో దళిత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు వైయస్ఆర్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, గోపాలపురం మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు, మాజీ రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు గార్లు హాజరై కూటమి ప్రభుత్వ దుష్పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## అనంతలో జరిగిన నంబూరి వైన్ షాప్ పై దాడి, నిందితులు అరెస్ట్


- నిప్పంటించడంతో పాటు ఆస్తి నష్టపరిచిన కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్...
- 14 రోజుల రిమాండ్ ...జిల్లా జైలుకు తరలింపు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జనవరి 17 :** అనంతపురం జిల్లా అనంతపురం కేంద్రంలో నంబూరి వైన్స్ షాప్ పై దాడి నిప్పంటించిన సంఘటనలో ముగ్గురు నిందితులను అనంతపురం నగరం ఫోర్త్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు అరెస్టుకు సంబంధించిన వివరాలను సీఐ జగదీష్ వివరాలు ప్రకటించారు లి ప్రధాన నిందితుడైన మోహన్ కుమార్, ఇతని తమ్ముడు అఖిల్ కుమార్ మరియు ఇతని స్నేహితుడైన బాబా ఫకృద్దీన్ లను అరెస్టు చేసిన నాల్గవ పట్టణ పోలీసులు

12/13-01-2026 తేదీల మధ్య రాత్రి సమయంలో అనంతపురం నగరంలోని నంబూరి వైన్ షాపుపై దాడి చేయడంతో పాటు నిప్పంటించి సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం కలిగించిన ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారులి అరెస్టయిన నిందితుల వివరాలు:) అనంతపురంలోని లక్ష్మీ నగర్ కు చెందిన దొండ్లగు మోహన్ కుమార్ అఖిల్ కుమార్ (మోహన్ కుమార్ తమ్ముడు)) కళావతి కొట్టాలకు చెందిన బాబా ఫక్రుద్దీన్ ఏ గాబరా (అఖిల్ కుమార్ స్నేహితుడు) ఈ ముగ్గుర్ని ఈరోజు అనంతపురం ఎక్సైజ్ కోర్టులో హాజరు పరిచామని... ఈ ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ గౌరవ జడ్జి శ్రీమతి హారిక గఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ ముగ్గురు నిందితులను జిల్లా జైలుకు తరలించామని సి.ఐ తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం





- ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీల ఏర్పాటు
- శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ చరణ్...

**అంకుశం న్యూస్ పెనుగొండ జనవరి 17:** శ్రీ సత్య సాయి జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ఐకమత్యంతో ముందుకు కదలాలని వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షురాలు మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ పిలుపునిచ్చారు శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ, వార్డు స్థాయి కమిటీల నిర్మాణానికి సంబంధించిన అవగాహనా కార్యక్రమం మాజీ మంత్రివర్యులు,పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని తన సొంత స్వస్థలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ, అందరూ సమన్వయంతో, ఎలాంటి లోపాలు లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామ కమిటీలను పటిష్టంగా, త్వరితగతిన ఏర్పాటు చేసేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు..

ప్రతి స్థాయి నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అందరికీ సరైన స్థానం లభించేలా, ప్రతి ఒక్కరి కృషి గుర్తింపు పొందేలా, పార్టీకి గట్టి పునాది వేసి భవిష్యత్తు విజయాలకు మార్గం సుగమం చేసేలా ఈ నిర్మాణం తీర్చిదిద్దాం.
స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే ఈ కమిటీలను పక్కాగా ఏర్పాటు చేసుకుంటే పరస్పర సమన్వయం మరింత మెరుగవడమే కాకుండా, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు సమిష్టిగా పోరాడేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించి ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఈ టాస్క్‌ను పూర్తి చేయడంలో మన పెనుకొండ నియోజకవర్గం ముందుండాలని ఉషాశ్రీ చరణ్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి , రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ వజ్ర భాస్కర్ రెడ్డి , పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు మధుమతి, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిసిఐ అబ్జర్వర్ గా కెడిసిఎ సెక్రటరీ ఎమ్.రవీంద్ర చౌదరి నియామకం



**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విజయవాడ జనవరి 17:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ సభ్యులు ఎం రవీంద్ర చౌదరికి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ బీసీసీఐ లో ఒక అరుదైన పదవి లభించింది ఈ నెల 21వ తేదీ నాగపూర్ లో జరిగే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మొదటి టి-ట్వంటీ మ్యాచ్ కి అబ్జర్వర్ గా కెడిసిఎ (కృష్ణ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్) సెక్రటరీ ఎమ్.రవీంద్ర చౌదరి నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎమ్.రవీంద్ర చౌదరి కి అభినందనలు తెలిపింది. గత 40 సంవత్సరాలుగా క్రికెట్ కి అందిస్తున్న సేవలకి ఎమ్.రవీంద్ర చౌదరికి తగిన గుర్తింపు లభించందని క్రికెట్ అభిమానులు, క్రికెట్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హరిదాసులను సత్కరిస్తున్న సురేష్ శర్మ సతీష్ బ్రదర్స్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 17 :** సంక్రాంతి నెల ప్రారంభం నుండి సంక్రాతి పండుగ వరకు నెల అంతా ప్రతిరోజు తెల్లవారుజామున హరినామ కీర్తనలు చేసే హరిదాసులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రెడ్డి సురేష్ శర్మ అన్నారు. నెల రోజులు గ్రామం అంతా సంచారం చేసిన ఇద్దరు హరిదాసులను శనివారం నాడు సమితి ఆధ్వర్యంలో సురేష్ శర్మ బ్రదర్స్ నూతన వస్త్రాలు స్వయంపాకం దక్షిణ తాంబూలాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రజలు మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా పోలీసు సేవలు సులభంగా పొందవచ్చును

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**అంకుశం న్యూస్ విజయనగరం జనవరి 17:** డిజిటల్ పాలనలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, త్వరితంగా మరియు పారదర్శకం గా అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేసపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ఫీచర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, జనవరి 17న ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, మాట్లాడుతూ - డిజిటల్ పాలనలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా మరియు వేగవంతంగా అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు సులభంగా ఇంటివద్ద నుండే పోలీసు సేవలను పొందవచ్చునన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు పోలీసుశాఖ సేవలైనటువంటి –ఎఫ్ఐర్, ఎఫ్ఐఆర్ ప్రస్తుత స్థితి, ఈ-చలాన్ వివరాలూ సంబంధిత పోలీస్ స్టేషనుకు వెళ్ళకుండానే సులభంగా పొందవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందుటకు ప్రజలు ముందుగా 9552300009 సెల్ నంబరును వారి మొబైల్ ఫోనులో సేవ్ చేసుకొని, ఆ నంబర్కు "హాయ్" అని మెసేజ్ చేయగానే వివిధ రకాల ప్రభుత్వ సేవలు వివరాలు మొబైల్ కు వస్తాయన్నారు. అందులో పోలీసుశాఖ సేవలను ఎంచుకొని ఎఫ్ఐఆర్, ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలాన్ వివారాలు సులభంగా ఇంటివద్ద నుండే పొందవచ్చునన్నారు. ఈ క్రింద ఇవ్వబడిన క్యుఆర్ కోడును స్కాన్ చేసి కూడా పైన తెలపబడిన పోలీసు సేవలు తక్షణమే పొందవచ్చునన్నారు. ఈ క్యూఆర్ కోడ్ను జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో, పోలీసు ఆఫీసులలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్)ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని ద్వారా ప్రజల సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, ప్రభుత్వం, ప్రజల మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.

## అమ్మోనియా పరిశ్రమకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ,ఉపముఖ్యమంత్రి






**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 17:** కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా పరిశ్రమకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏఎం గ్రీన్ సంస్థ యంత్రపరికరాల బిగింపు పైలాన్‌ను కూడా ఆవిష్కరించారు.

## దేవాలయాల భూముల పరిరక్షణకు సత్వర చర్యలు చేపట్టాలి

- జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్




**అంకుశం ప్రతినిధి నంద్యాల, జనవరి 17 :** దేవాలయాలకు చెందిన భూములు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆర్డీఓలు, తహాశీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేవాలయ భూముల పరిరక్షణ అంశంపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, బనగానపల్లె/డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, దేవాదాయ శాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వహణాధికారులపై ఉందన్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ ఆక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి, తదుపరి సమావేశంలో చర్చించి ఆక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల పేర్లను ఆన్లైన్‌లో మ్యూటేషన్ చేయించే విధంగా సంబంధిత మండల తహాశీల్దార్లకు సూచనలు జారీ చేయాలని ఆర్డీఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దు

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల స్పష్టీకరణ
- అనంతపురంలో వైసీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం
- ఫిబ్రవరి 15లోగా గ్రామ, సచివాలయ స్థాయిలో కమిటీల నియామకం
- రాచమల్లు శివ ప్రసాదరెడ్డి పిలుపు





**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 17 :** పార్టీలో ఎవరు అక్రమ కేసులకు భయపడవద్దని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పోరాటం చేయాలని వైఎస్ఆర్సిపి టాస్క్ ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారుప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకోసం క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలన్నారు. శనివారం నగరంలోని ఎ7 కన్వెన్షన్ హాల్‌లో వైసీపీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ సమన్వయకర్త, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ టాస్క్ ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయ, గ్రామ స్థాయి కమిటీల నియామకంపై వారు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేయాలని చూస్తున్నారన్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకున్న కార్యకర్తలను కాపాడుకునేందుకు తమ జీవితాలను పణంగా పెడతామని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగిస్తామని, తమ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసిన పోలీసులను చట్టపరంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్‌సీపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా గ్రామ, సచివాలయ స్థాయి కమిటీల నియామకం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులు, పార్టీ కోసం పనిచేసే వారిని కమిటీల్లో తీసుకోనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలైనా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, తమ పార్టీ కార్యకర్తలు ఎవరూ భయపడే పరిస్థితి లేదన్నారు. తమకు అధికారం ముఖ్యం కాదని, ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. సమావేశం అనంతరం పార్టీ సంస్థాగత నిర్మాణంపై వజ్ర భాస్కర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# గొట్లూరులో స్థల వివాదం
# అంగన్వాడి స్థలంలో విగ్రహ నిర్మాణానికి ప్రయత్నం

- అధికారులు స్పందించి యథావిధిగా అంగన్వాడి సెంటర్ నిర్మించాలి
- గొట్లూరు గ్రామ పెద్దల డిమాండ్!



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 17:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ గొట్లూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్‌కు కేటాయించిన స్థలంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రయత్నం తీవ్ర వివాదానికి దారితీసింది.అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గత నెలలో అంగన్వాడి భవనాన్ని జెసిబీ సహాయంతో తొలగించడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించి అంగన్వాడికి కేటాయించిన స్థలం అంగన్వాడికే సెంటర్ కె ఉండాలని,విగ్రహ ఏర్పాటు కోసం వేరే అనుకూలమైన స్థలాన్ని కేటాయిస్తామని గ్రామ పెద్దలు స్పష్టంగా తీర్మానించారు. అయినప్పటికీ ఈ స్థల వివాదం కోర్టులో స్టే ఉండగానే కొందరు వ్యక్తులు గ్రామ పెద్దల సూచనలను పట్టించుకోకుండా అంగన్వాడి స్థలంలోనే విగ్రహ నిర్మాణానికి పిల్లర్ పనులు ప్రారంభించడం మరింత వివాదానికి దారితీసింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా వెంటనే అధికారులు జోక్యం చేసుకుని అంగన్వాడి స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించి, యథావిధిగా అంగన్వాడి సెంటర్‌ను నిర్మించి చిన్నపిల్లలకు అందుబాటులో ఉండేలాగా గ్రామ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, బిజెపి ఓబీసీ మండల అధ్యక్షులు కట్టుబడి వెంకటేష్,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు తలారి నారాయణస్వామి, మరియు గ్రామ పెద్దలు గిరిక గోపాల్, కాటమయ్య,సాకే రామదాసు, నారాయణస్వామి, పోతలయ్య, పెద్దిరెడ్డి,పిట్ట నరసింహులు, వెంకటరెడ్డి,బిజెపి సోషల్ మీడియా సుబ్బరాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొదటిసారి ముంబైలో బీజేపీ పీఠం



**ముంబై :** మూడు దశాబ్దాల తర్వాత ముంబై రాజకీయాల్లో పెను మార్పు వచ్చింది. దేశంలోని అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు బీజేపీ పాలనలో ఉంది. మహా యుతి కూటమి మెజారిటీ మార్కును దాటింది. ముంబైలో తొలిసారిగా మేయర్ పదవిని చేపట్టే స్థితికి బీజేపీ చేరుకుంది. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా తన పనితీరుతో గౌరవాన్ని కాపాడుకున్నారు. మరోవైపు, ఠాక్రే సోదరులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, అయితే అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఎఐఎంఐఎం అందరినీ ఆశ్చర్యపరుస్తూ దూసుకుపోయింది. 227 మంది సభ్యులున్న ఃఓఅ సభలో మెజారిటీ సాధించడానికి 114 సీట్లు అవసరం. శుక్రవారం నాడు మహా యుతి ఈ సంఖ్యను దాటగలిగింది. బీజేపీ 89 సీట్లు గెలుచుకోగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకుంది. ఈ విధంగా, కూటమి స్వల్ప ఆధిక్యాన్ని కలిగి ఉంది, అయితే పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికి బీజేపీ షిండే వర్గంపై ఆధారపడవలసి ఉంటుంది.

**బీజేపీకి ముంబై మేయర్ పదవి**

బీజేపీ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ముంబై మేయర్ బీజేపీకి చెందినవారేనని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పదవి కంటే ముంబై ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం తనకు ముఖ్యమని అన్నారు. అయితే, షిండే వర్గం ముఖ్యమైన పదవులను, ముఖ్యంగా స్టాండింగ్ కమిటీని కోరుకునే అవకాశం ఉంది.ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఓఔా కలిసి 71 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ వర్గం 65 సీట్లు, ఓఔా 6 సీట్లు గెలుచుకున్నాయి. దాదర్, పరేల్, లాల్‌బాగ్, వర్లీ, శివ్డీ వంటి ముంబైలోని సాంప్రదాయ మరాఠీ ప్రాంతాల్లో ఠాక్రే కుటుంబం పట్టు నిలుపుకుంది. వర్లీలో షిండే వర్గం అభ్యర్థి ఓడిపోయారు. అయితే, థానే, నవీ ముంబై వంటి ప్రాంతాల్లో ఈ కూటమి ప్రభావం చూపించలేకపోయింది.ఎన్నికల ఫలితాల తర్వాత ఏక్‌నాథ్ షిండే బీజేపీకి బలమైన మిత్రుడిగా ఎదిగారు. ఆయన నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకోగా, ఠాక్రే వర్గం కంటే తక్కువ సీట్లు వచ్చాయి, కానీ అధికారం తాళం చెవి మాత్రం వారి చేతుల్లోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది అజిత్ పవార్ రాజకీయ ప్రాముఖ్యతపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది.ఈ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఓఎఓ అత్యంత ఆశ్చర్యకరమైన పనితీరు కనబరిచింది. పార్టీ తన సీట్లను 2 నుంచి 8కి పెంచుకుంది. మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓఎఓ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌కు భారీ నష్టం కలిగించాయి. ఓవైసీ చేసిన వ్యాఖ్యల ప్రభావం మైనారిటీ ఓట్లపై పడిందని భావిస్తున్నారు.ఈసారి కాంగ్రెస్ మహా వికాస్ అఘాడి నుంచి విడిపోయి ఎన్నికల్లో పోటీ చేసింది. పార్టీ 24 సీట్లు గెలుచుకుంది, ఇది 2017తో పోలిస్తే తక్కువ. కూటమితో సంబంధం లేకుండా ఉండటం ద్వారా ఉత్తర భారతీయ, ముస్లిం ఓట్లను కాపాడుకున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే, ఎఐఎంఐఎం ఆధిక్యం కాంగ్రెస్‌కు కూడా నష్టం కలిగించింది.

**'ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం' ప్రభావం**

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఓటర్లు కేంద్రం, రాష్ట్రం, నగరంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉండాలన్న బీజేపీ నినాదానికి మద్దతు ఇచ్చారు. బీజేపీ హిందుత్వ, అభివృద్ధి ఎజెండా ఠాక్రే వర్గం చేస్తున్న మరాఠీ అస్మితా రాజకీయాలపై ప్రభావం చూపింది. బీజేపీకి వివిధ వర్గాల మద్దతు లభించింది.

**యుద్ధం ఇప్పుడే ప్రారంభం**

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో తమను నిర్వీర్యం చేశామని భావిస్తున్న బీజేపీ నేతలకు అది ఎప్పటికీ సాధ్యం కాదని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే స్పష్టం చేశారు. యుద్ధం ఇప్పుడే మొదలైందని, ఇది ముగింపు కాదని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ కుట్రలను త్వరలోనే బయటపెడతామని అన్నారు. ముంబైలో శివసేన (యూబీటీ) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని, అదే నెరవేరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు.స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే బీజేపీ గెలుపొందిందని ఉద్ధవ్ థాకరే ఆరోపించారు. కుట్రపూరితంగా, అక్రమంగా విజయం సాధించిందని దుయ్యబట్టారు. ముంబైని పూర్తిగా తాకట్టు పెట్టాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల్లో తమ పార్టీ 64 స్థానాలను కైవసం చేసుకుందని గుర్తు చేశారు. 227 స్థానాలున్న బీఎంసీలో బీజేపీ 89 స్థానాలు, శివసేన (షిండే) 27 స్థానాలు, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 64 స్థానాల్లో విజయం సాధించాయి.

## కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి జేఈవో సమీక్ష






**అంకుశం న్యూస్ కడప జనవరి 17:** కడప జిల్లా, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జనవరి 19 నుండి 27 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో ఏర్పాట్లపై టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జనవరి 18వ తేదీ సాయంత్రం 6 గం.లకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో ఆదేశాలు ఇచ్చారు. 24వ తేదీ ఉదయం 10.30 గం.లకు స్వామి వారి కల్యాణం, 25వ తేదీ రథోత్సవంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని సూచించారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

19. వ తేదీ ఉదధ్వజారోహణం (మీన లగ్నం) రాత్రి చంద్రప్రభ వాహనం
20.01.2026 ఉదయం సూర్యప్రభవాహనం రాత్రి పెద్దశేష వాహనం
21.01.2026 ఉదయం చిన్నశేష వాహనం రాత్రి సింహ వాహనం
22.01.2026 ఉదయం కల్పవృక్ష వాహనం రాత్రి హనుమంత వాహనం
23.01.2026 ఉదయం ముత్యపుపందిరి వాహనం రాత్రి గరుడ వాహనం
24.01.2026 ఉదయం కల్యాణోత్సవం రాత్రి గజ వాహనం
25.01.2026 ఉదయం రథోత్సవం రాత్రి ధూళి ఉత్సవం
26.01.2026 ఉదయం సర్వభూపాల వాహనం రాత్రి అశ్వ వాహనం
27.01.2026 ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం రాత్రి హంసవాహనం, ధ్వజావరోహణం

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, వీజీవో గిరిధర్, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, ఆలయ అర్చకులు మయూరం కృష్ణ స్వామి, అర్చకులు, టీటీడీ అధికారుల, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ-ఆరో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అవార్డు రావడం గర్వకారణం.


- ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 17:** సాంకేతికతను అందిపుచ్చుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి విజన్ కు అనుగుణంగా ఆర్టిసి ముందుకు వెళ్తోందని కడప ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు గారు పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ-ఆరో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం పై ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు గారు హర్షం వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావు గారి కృషితోనే ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు సాధించడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. ఆర్టీసీ చైర్మన్, జోనల్ చైర్మన్ లు, అధికారులు సూపర్వైజర్లు సిబ్బంది ప్రజలకు అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ ద్వారా ప్రజలకు మరింత సేవలందిస్తామని పూల నాగరాజు గారు తెలిపారు.

## 18 న స్పందన లో ఉచిత వైద్య శిబిరం!

- స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ శ్రీ మతి సోనియా.



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 17:** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి వద్ద గల స్పందన హాస్పిటల్ లో ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉచిత షుగర్ బిపి పరీక్షల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్. బషీర్, డాక్టర్.సోనియాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో షుగర్, బీపీలు సర్వ సాధారణ అయినవని, కానీ వీటి పట్ల తప్పనిసరిగా జాగ్రత్తలు వహించితే మంచి ఆరోగ్యం వస్తుందని తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఖాళీ కడుపుతో రక్త పరీక్ష ఉదయం ఎనిమిదిలోగా (సరియైన రిపోర్ట్ కోసం) ఇవ్వవలెనని తెలిపారు. తదుపరి చికిత్సలు సలహాలు ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్. ఘంటసాల రాఘవ, డాక్టర్ టి ఎం బషీర్ ఈ శిబిరంలో రోగులకు వైద్య చికిత్సలను అందిస్తారని తెలిపారు. కావున ఇటువంటి అవకాశాన్ని గ్రామీణ, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బీహార్‌లో గెలిచాం..
## బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

బీహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక పశ్చిమ బెంగాల్‌కు సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,